# 14

# యెజెబెలు సభ్యురాలుగానున్న సంఘం

## (2:18-29)

మన స్టడీస్‌లో, ఎఫెసు, స్ముర్న, పెర్గము అను ఆసియాలోని మూడు అతి ప్రాముఖ్యమైన పట్టణాలను సందర్శించాం: ఆగ్నేయ దిశగా లోనికి కదిలి యిప్పుడు తుయతైరాకు[1] చేరుకుంటాం. తుయతైర కొంత ధనికమైన పట్టణమే, కాని ఆరంభ సంఘ దినాల్లో, అది అంత ప్రాముఖ్యమైనది కాదని ఎక్కువ మంది జనులు తలంచేవారు. పెర్గమునుండి సార్డీస్‌కు వెళ్లే మార్గంలో తక్కినవారు ఆగిపోతారు. అది "తక్కువగా తెలియబడింది, తక్కువ ప్రాముఖ్యమయ్యింది, తక్కువ సుప్రసిద్ధమైనది."[2] ఆసియాలోని ఏడు పట్టణాలలో దీని పరిస్థితి యిది.

నేను నా భార్య టర్కీని సందర్శించినప్పుడు, తుయతైర అంత ప్రాముఖ్యత కలిగింది కాదని మా గైడు తలంచాడు. ఇజ్మీర్‌లో ఒక రాత్రి గడిపిన మీదట "తుయతైరను దర్శించవలసిన అవసరమే లేదు, అక్కడ చూచేది ఏమీ ఉండదు. అక్కడికి పోయి రావాలంటే రేపు రాత్రి ఔతుంది" అని మా గ్రూపుతో గైడు అన్నాడు. "తక్కినవారి సంగతి నాకు తెలియదు, కాని ఏడు సంఘాల స్థలాలన్నీ చూడడానికి నేను వచ్చాను" అని నేను తీవ్రంగా అన్నాను!

ఇతరులు కూడ అలాగే ఫీలయ్యారు. గనుక మరునాడు పెర్గమమును దర్శించి ఇజ్మీర్‌కు తిరిగి రాకుండగనే సంతోషం లేని గైడ్ దూర ప్రయాణంలో మమ్ములను తీసికొనిపోయాడు. మేము వెళ్లేటప్పటికే చీకటిపడింది. మా గైడ్ చెప్పింది నిజమే: కేవలం కొన్ని పాత రాళ్లు, గతానికి చెందిన కొద్ది జ్ఞాపకాలు మాత్రమే మిగిలాయి.[3] ఇజ్మీర్ తిరిగి రావడానికి చాల చీకటి పడుతుందని అతడు చెప్పిన మాట కూడ వాస్తవమే. మరునాడు మేమందరం బహుగా అలసిపోయాం. అయినా, మేము అక్కడికి వెళ్లినందుకు నాకు సంతోషంగా ఉంది. సందె చీకటిలో అక్కడనున్న శిథిలాల మధ్య నిలిచి Harvey Porter యిలా చదువగా విన్నప్పుడు నా హృదయాన్ని కదిలించింది:

> తుయతైరలో ఉన్న సంఘపు దూతకు యీలాగు వ్రాయుము –
>
> అగ్ని జ్వాలవంటి కన్నులును అపరంజినిపోలిన పాదములునుగల దేవుని కుమారుడు చెప్పు సంగతులేవనగా – నీ క్రియలను, నీ ప్రేమను, నీ విశ్వాసమును, నీ పరిచర్యను, నీ సహనమును నేనెరుగుదును ... (2:18, 19).

తక్కిన ఉత్తరాలన్నిటి కంటె తుయతైర ఉత్తరం చదవడానికి సోదరులు Porter గార్కి ఎక్కువ సమయం తీసికొంది. ఎఫెసు ఉత్తరానికి ఏడు వచనాలు మాత్రమే ఉన్నాయి; స్ముర్న ఉత్తరానికి నాలుగు; పెర్గమముకు ఆరు; అయితే తుయతైర ఉత్తరానికి 12 వచనాలున్నాయి. ఇది అన్నిటిలో అతి పెద్దది, ఎక్కువ సమాచారం కలిగిన ఉత్తరమై ఉంది. మొదటి శతాబ్దపు రచయితలకు తుయతైర ప్రాముఖ్యం కాకపోవచ్చు 20వ శతాబ్దంలో మా గైడుకు ప్రాముఖ్యం కాకపోవచ్చు కాని, యేసుకు అది ప్రాముఖ్యమైనది! యేసుకు న్యూయార్క్ పట్టణమన్నా, లండన్, టోక్యో, సిడ్నీ అనేవాటిమీద అభిలాష లేదు. జడ్సోనియా, ఆర్కన్సాస్; డెమెరార, గయాన; పోర్ట్ హర్ కోర్ట్, నైజీరియా; హైదరాబాద్, ఇండియాలపై కూడ సమానంగానే అభిలాష కలిగియున్నారు.

ఆరంభ రచయితలు తుయతైరను గూర్చి ఎక్కువగా చెప్పియుండక పోవచ్చు, కాని వారు చెప్పింది విశదపరచుతుంది. తుయతైర పెద్దది కాకపోయినా, అది వర్తకానికిని, వ్యాపారానికిని కేంద్రమైయుంది. "అప్పుడు లూదియయను దైవభక్తిగల యొక స్త్రీ వినుచుండెను. ఆమె ఊదారంగు పొడిని అమ్ము తుయతైర పట్టణస్థురాలు ..." అని మనం (అపొ. 16:14ఎ)లో చదువుతాం. ఉన్ని పరిశ్రమకును, ఖరీదైన ఎరుపు రంగు అద్దకానికిని ఆ పట్టణం పేరుగాంచింది. ఎక్కువగా తెలియబడని గుల్ల చేపనుండి అది బొట్లు బొట్లుగా తీయబడుతుంది.

వర్తక సంబంధమైన యూనియన్లకు తుయతైర ప్రత్యేకంగా పేరుగాంచింది. "ప్రాచీన ప్రపంచంలోని ఏ యితర పట్టణం కంటెను ఈ యూనియన్లు విస్తారంగాను శ్రేష్ఠంగాను నిర్వహించబడ్డాయి."[4] తోలు పనివారికి, ఉన్ని, నూలు నేతపనివారికి, లోహపు పనివారికి, మట్టి పాత్రలు చేయువారు, అద్దకం వేసేవారు, వస్త్రాలను తయారీ చేసేవారు, రొట్టెలు కాల్చేవారు, తక్కిన వృత్తులన్నిటివారికి ఈ యూనియన్లుండేవి. ఈ యూనియన్లు శక్తివంతంగా ఉండేయి. యూనియన్లో ఒకడు సభ్యుడు కానట్టయితే, వానికి ఉద్యోగం దొరకదు.[5] ఉదాహరణకు, రొట్టెలు తయారు చేయువారి యూనియన్లో నీవు చేరకపోతే, నీవు రొట్టెల వ్యాపారం చేయలేవు.

క్రైస్తవులకుండే సమస్య ఏమంటే "ప్రతి యూనియన్కు వారి సొంత ఆరాధ్య దేవత, విందులు, సీజన్కు సంబంధించిన పండుగలు అందులో లైంగిక వేడుకలు చేర్చబడతాయి."[6] ఈ యూనియన్ మీటింగ్స్ సాధారణంగా, విగ్రహములకు బలి యిచ్చినవాటిని తినడంతోను, అవినీతితోను కూడి ఉంటాయి.[7] రెండవ శతాబ్దానికి వచ్చేసరికి, క్రైస్తవులు ఈ (గిల్డ్స్) యూనియన్లలో చేరకూడదని అనేక మంది క్రైస్తవ నాయకులు ఉపదేశింపసాగారు – ప్రకటన వ్రాసే సమయానికి, క్రైస్తవులు సందిగ్ధంలో పడి సతమతమౌతున్నారు. వారి సమస్యను మనం అభినందించాలంటే, నీవొక ముస్లిమువో, హిందువుడవో, బౌద్ధుడవో కాకుంటే నీకు ఏ ఉద్యోగం రాదనుకో.[8] ఆలాటి పరిస్థితియైతే, నీ కుటుంబ పోషణ నిమిత్తము నీవు నీ విశ్వాసాన్ని రాజీ చేస్తావా? లేక వారిని ఆకలితో ఉండనిస్తావా?

దీర్ఘమైన ఈ ఉత్తరం చదివేటప్పుడు ఈ ప్రశ్నను నీ మనస్సులో ఉంచుకో.

## శుభ వచనం (2:18ఎ)

ఉత్తరం ఈ మాటలతో ఆరంభమౌతుంది: "తుయతైరలో ఉన్న సంఘపు దూతకు [వర్తమానికునికి] ఈలాగు వ్రాయుము" (18ఎ వ.). తుయతైరలో సంఘం ఎప్పుడు ప్రారంభమయ్యిందో మనకు తెలియదు. తమ యింటికి తిరిగి వెళ్లినప్పుడు, లూదియాయు ఆమె యింటివారును తమ విశ్వాసాన్ని పంచుకొని ఉండవచ్చు, లేదా పౌలు ఎఫెసులో ఉన్నప్పుడు అది ప్రారంభింపబడి యుండవచ్చు (అపొ. 19:10).

## యేసును గూర్చిన వర్ణన (2:18బి)

ప్రాముఖ్యమైన "దేవుని కుమారుడు" అనే మాటలు చేర్చడంతో మొదటి అధ్యాయంలో తన్ను పరిచయం చేసికొన్న మాటలతో గ్రంథ కర్త తానే అని పరిచయం చేసికొంటున్నాడు – "అగ్ని జ్వాలవంటి కన్నులును అపరంజినిపోలిన పాదములునుగల దేవుని కుమారుడు ..."[9] (18బి వ.). (పేజీ 109 చూడు.) 1వ అధ్యాయంలో "మనుష్యకుమారునిపోలిన ఒకడు" ఎవరో అనే సందేహం ఉంటే, అది యేసు అని తేలిపోయింది.

తన్ను గూర్చి మూడు శక్తివంతమైన సత్యాలను యేసు ఈ స్థానిక సంఘానికి జ్ఞాపకం చేశారు: (1) ఆయన ఎట్టి లోపము లేనివాడు; ఆయన "దేవుని కుమారుడు." (2) ఆయన సర్వజ్ఞుడు; ఆయన "అగ్ని జ్వాలవంటి కన్నులు గలవాడు." "నేనెరుగుదును" అని తరువాత వచనం అంటుంది. 23వ వచనంలో "అంతరింద్రియములను హృదయములను పరీక్షించువాడను నేనే" అని యేసు నొక్కి పలికారు. (3) ఆయన న్యాయవంతుడు; "అపరంజినిపోలిన పాదములు గలవాడు." మొదటి అధ్యాయంలోనైతే, "ఆయన పాదములు కొలిమిలో పుటము వేయబడి మెరయుచున్న అపరంజితో సమానమై యుండెను" (1:15ఎ). (పేజీ 109 చూడు.) దుష్టులు ఆయన శిక్షనుండి తప్పించుకొనజాలరనడానికి యిది సూచనగా ఉంది. ఉత్తరంలో తరువాత, భక్తిహీనులను "బహు శ్రమలపాలు చేతును" అని ఆయన అన్నారు (2:22). "మారుమనస్సు పొందనివారిని" నిశ్చయముగా "శ్రమతో" చంపుతానని చెప్పారు (2:23).

## మెప్పు (2:19)

భయంకరమైన గుణగణాలు ఎందుకు అవసరమో యేసు వివరించకముందు, ఆ స్థానిక సంఘంలో ఆయన కనుగొనిన మేలైన లక్షణాలను పేర్కొన్నారు: "–నీ క్రియలను, నీ ప్రేమను,[10] నీ విశ్వాసమును, నీ పరిచర్యను, నీ సహనమును[11] నేనెరుగుదును; నీ మొదటి క్రియలకన్న నీ కడపటి క్రియలు మరియెక్కువైనవని యెరుగుదును" (19 వ.). ఏ యితర స్థానిక సంఘంలో లేనంత మెప్పును ప్రభువు తుయతైరలో కనుగొన్నారు.

### సంఘము మెప్పించేలా ఉంది

అది పని చేసే సంఘం. "నీ క్రియలను నేనెరుగుదునని" ఆయన అన్నారు. "పోయిన

సంవత్సరం ఎవరూ బాప్తిస్మం పొందలేదు, ఎవరూ సహవాసానికి పునరుద్ధరింపబడలేదు, ఎవరూ మాతో సభ్యత్వాన్ని పెట్టుకోలేదు. నమ్మకమైనవారు కడమట్టుకు నిలుపుకునేలా ప్రార్థించండి" అని బ్రదర్ హుడ్ పబ్లికేషన్‌కి రిపోర్టు పంపిన స్థానిక సంఘంలా యిది లేదు.[12] తుయతైరలోని సంఘము డైనమిక్‌గా, సజీవంగా, చురుకుదనంగా ఉంది.

అది ప్రేమించే సంఘం. "... నీ ప్రేమను నేనెరుగుదును" అని యేసు అన్నారు. "సహోదర ప్రేమ విషయములో ఒకనియందొకడు అనురాగముగలవారై" మనం ఉండ వలసియుంది (రోమా 12:10ఎ). ప్రేమను బట్టి ఆ ఏడు స్థానిక సంఘాల్లోను మెప్పు పొందింది యిది ఒకటే కావచ్చు.

అది సహాయము చేసే సంఘమైయుంది. "... నీ పరిచర్యను ... నేనెరుగుదును" అని యేసు అన్నారు. ఈ స్థానిక సంఘం యొక్క ప్రేమ ఆచరణతో కూడినదైయుంది. ఇతరులకు సహాయం చేసే మార్గాలను ఆ సభ్యులు కనుగొన్నారు.

అది నమ్మికయుంచిన సంఘం. "నీ విశ్వాసమును ... నేనెరుగుదును" అని ప్రభువు అన్నారు. తమ సొంత శక్తి మీద ఆనుకొనడానికి బదులు, వారు తమ ప్రభువు మీద ఆనుకొన నేర్చుకున్నారు.

వారు నిలకడగా ఉన్నారు. "... నీ సహనమును నేనెరుగుదును" అని ఆయన అన్నారు. భక్తిహీనమగు సమాజంచే ఆవరించబడడం నిరాశజనకంగా ఉండియుండవచ్చు, కాని క్రైస్తవులు తమ జీవన విధానాన్ని మానుకోలేదు.

**సంఘము వృద్ధి చెందుతూ ఉంది**

సంఘము సత్ క్రియలయందు వృద్ధి చెందుతున్నట్టు చెప్పబడింది బహు అసహజమైన కామెంటైయుంది: "నీ మొదటి క్రియలకన్న నీ కడపటి క్రియలు మరియెక్కువైనవని యెరుగుదును" అని ఆయన అన్నారు. కాలం గడిచేకొలది ఉత్సాహం తగ్గిపోయి ఎక్కువ చేయడంకంటె తక్కువ చేయడమనేది సహజమై ఉంటుంది, కాని తుయతైర సంఘము ప్రభువు కొరకు అనుదినం ఎక్కువగానే చేస్తుంది. ఈ విషయంలో, మిగిలిన స్థానిక సంఘములన్నిటి కంటెను – ప్రత్యేకించి సార్దీస్ సంఘం కంటె వ్యతిరేకంగా ఉన్నట్టుంది (3:1). "సంఘమునకున్న ఒకే భద్రత ముందుకు సాగడమే"[13] అని James M. Tolle చెప్పాడు.

## శిక్ష (2:20-23)

సంఘాలన్నిటివలెనే, తుయతైరకు బలములు మాత్రమే గాక, దాని బలహీనతలు కూడ దానికున్నాయి. యేసు దాని సద్గుణాలను మెచ్చుకున్నారు; దాని దుర్గుణాలను ఆయన ఖండించారు: "అయినను నీమీద తప్పు ఒకటి నేను మోపవలసియున్నది; ఏమనగా, తాను ప్రవక్త్రినని చెప్పుకొనుచున్న[14] యెజెబెలను స్త్రీని నీవుండనిచ్చుచున్నావు. జారత్వము చేయుటకును, విగ్రహములకు బలియిచ్చిన వాటిని తినుటకును అది నా దాసులకు బోధించుచు వారిని మోసపరచుచున్నది" (20 వ.).

## దోషియని తీర్పు తీర్చబడిన "ప్రవక్త్రిని"

అబద్ధ బోధ చేసే ఒక స్త్రీ తుయతైర సంఘంలో ఉన్నట్టు విదితమైయుంది[15] ఆమె నిజమైన పేరు యెజెబెలు కాకపోవచ్చు; ఆ పేరు తన తల్లిదండ్రులు ఆమెకు యిచ్చియుండక పోవచ్చు ఎందుకంటె ఆలాటి పేర్లు మనం మన బిడ్డకు యివ్వం. పాత నిబంధనలో అవమానకరమైన యెజెబెలు అడుగుజాడలను తాను వెంటాడుతున్నందున యేసు ఆమెను యెజెబెలని పిలిచియుండవచ్చు.

యెజెబెలు ఇశ్రాయేలు రాజైన ఆహాబును వివాహమాడిన ఒక విగ్రహారాధన చేసే రాజ కుమార్తె. ఆమె అతనిని ఘోరమైన విగ్రహారాధనకు నడిపించింది.[16] షోమ్రోనులో బయలు దేవతకు గుడి కట్టించేలా అతనిని ప్రేరేపించింది. అంతే కాక, తన భోజనపు బల్ల యొద్ద 400 మంది అష్షేరా[17] ప్రవక్తలకు భోజనం చేసే ఏర్పాట్లు చేసింది. యెజెబెలును గూర్చి నేను ఆలోచించినప్పుడు, అందమైన, ఆకర్షణీయమైన చెరుపు స్వభావముగల స్త్రీని గూర్చి నేను తలంచుతాను. దీనికి తోడు – యుక్తిగల, అన్యాయాన్ని వెనుకాడని, నీతిలేనిదైయుంది.

తుయతైరలోని యెజెబెలు ఆలాటి లక్షణములు గలదైయుండవచ్చు. తాను ప్రవక్త్రిని అని చెప్పుకునే అత్యాశ గలిగి యితరులను సమ్మతింపజేయునదై ఉంది. సంఘపు ఆరంభ దినాల్లో, అద్భుతమైన వరాల్లో ప్రవచన వరం ఒకటి (1 కొరింథీ. 12:10).[18] ఈ వరము పురుషులకేమి స్త్రీలకు కూడ యివ్వబడేది (అపొ. 2:17; 1 కొరింథీ. 11:5). సంఘ కూడికలో బహిరంగంగా స్త్రీలు ఈ వరాన్ని వాడుకునే వీలుండదు (1 కొరింథీ. 14:34),[19] వారు కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులలో మాత్రమే వాడుకోవచ్చు (1 కొరింథీ. 11:5). ఏదియెలాగున్నా, ఆ స్త్రీకి ఈ వరము ఉన్నదని ప్రభువు చెప్పలేదు. కాని ఆమె తానే ప్రవక్త్రినని చెప్పుకొంటుంది. "ప్రవక్త్రియని చెప్పుకొనేదని" నేడు మనమంటాం.

జ్ఞానతత్వవాదులవలె[20] ఈ తప్పుడు ప్రవక్త్రిని తనకు "లోతైన సంగతులు" తెలుసునని, తన ద్వారానే ఈ లోతైన అనుభవం లభ్యమౌతుందని చెప్పుకునేది. ఆమె బోధకు యేసు – "సాతాను యొక్క గూఢమైన సంగతులని" దానికి పేరు పెట్టారు (2:24).[21] లోకంతో క్రైస్తవునికి ఉండవలసిన సంబంధం గూర్చి తనకు తంత్రమైన ఏర్పాటు ఉన్నట్టు ఆమె చెప్పుకునేదైయుంది. ఆమె సందేశం యొక్క అంతర్భాగంలోని విషయం గ్రహించడం కష్టం కాదు: "మీ కుటుంబాలను మీరు పోషించుకొనడానికి మీరు (గిల్డ్స్) యూనియన్‌లో భాగమై యుండడం అవసరమని దేవుడు నాకు తెలియజేశాడు – మీ వృత్తిలో మీరు విజయవంతులై ఉండాలని నిజంగా ఆయన కోరుకున్నాడు – నమ్మకమైన ఆయన ప్రవక్త్రినికి మీరు అధికంగా యివ్వ సమర్థులవ్వాలి!"

ఆమె తన తప్పుడు బోధను యిండ్ల యొద్ద చెప్తూతూ ఉండవచ్చు. రాజ భవనంలాటి తన గృహానికి తనను వెంబడించేవారిని ఆహ్వానించగలిగే పలుకుబడి గల ధనికురాలై ఉండవచ్చు. తనను వెంబడించేవారి కొరకు ఆమె యిండ్లిండ్లు తిరుగుతూ ఉండవచ్చు. తన విధానమేమైయున్నా, తన సిద్ధాంతంవలన, "జారత్వము చేయుటకును,[22] విగ్రహములకు బలి యిచ్చినవాటిని తినుటకును" క్రైస్తవులు లాగబడ్డారు (20బి వ.). బిలామీయుల యొక్కయు, నీకొలాయితుల యొక్కయు బోధకు అదే ఫలితం వచ్చినందున

(2:14, 15), వేరొక పేరుతో యిది కూడ అదే సాతాను యొక్క తయారీయై ఉన్నట్టుంది.

అనేకులు ఏమి వినగోరుతున్నారో దానినే తాను చెప్పుతున్నందున యెజెబెలు విజయవంతంగా ఉంది. కొందరు ... "హితబోధను సహింపక, దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమకొరకు పోగుచేసికొని, సత్యమునకు చెవి నియ్యక కల్పనా కథలవైపునకు" తిరుగు కాలము వచ్చునను మాట ఎల్లవేళలా నిజమయ్యే ఉంది (2 తిమోతి 4:3, 4).

### రాజీపడే జనులు

యెజెబెలుతోను, దాని అనుచరులతోను మాత్రమే ప్రభువు సంతోషము లేనివారై యుండలేదు. ఆలాటి చెరిపే బోధను చేయనిచ్చే స్థానిక సంఘం విషయంలో ప్రత్యేకించి సంతోషము లేనివారై ఉన్నారు. "అయినను నీ మీద తప్పు ఒకటి నేను మోపవలసి యున్నది; ఏమనగా, తాను ప్రవక్త్రినని చెప్పుకొనుచున్న యెజెబెలను స్త్రీని నీవుండనిచ్చు చున్నావు" (20ఏ వ.). "నిష్ఫలమైన అంధకార క్రియలలో పాలివారైయుండక వాటిని ఖండించుడి" అని పౌలు ఆజ్ఞాపించాడు (ఎఫెసీ. 5:11). "సహోదరుడనబడిన వాడెవడైనను జారుడుగాని ... అయియున్నయెడల, అట్టివానితో సాంగత్యము చేయకూడదు భుజింపనుకూడదని" అతడు క్రైస్తవులకు తెలిపాడు (1 కొరింథీ. 5:11).

యెజెబెలుతోను దాని అనుచరులతోను తుయతైర సంఘం తమ సహవాసాన్ని ఎందుకు వెనుకకు తీసికొనకూడదు? యెజెబెలు సంఘ నాయకులలో ఒకని భార్యయై ఉన్నట్టు చెప్పబడింది.[23] 20వ వచనంలో, కొన్ని ప్రాచీన ప్రతులలో "నీ స్త్రీ" అంటే గ్రీకులో "నీ భార్య"[24] సాధారణంగా చెప్పే విధానం ఉన్నట్టు చెప్పబడింది. యెజెబెలు సువార్తికుని యొక్కగాని, పెద్ద యొక్కగాని భార్య అయ్యుండవచ్చు. తన్ను ఎదిరించేవారికి బాధను కలిగించే సామర్థ్యంగల స్త్రీయైయుంటుంది.

కొరింథులోవలె, తీర్పు తీర్చ కూడదనే భావనయందు ఈ స్థానిక సంఘం అతిశయించే అవకాశముంది (1 కొరింథీ. 5:1, 2 చూడు). ముందుగా నేను ప్రస్తావించినట్టు, ప్రేమకు మెచ్చుకొనబడింది ఈ స్థానిక సంఘం మాత్రమే. కలత కలుగుతుందనే భావంతో కొంత మంది సభ్యులలో ప్రేమ అనేది తమ పాపాన్ని చూడక విడిచి పెట్టబడే మధురమైన (సెంటిమెంట్) అభిప్రాయం ఉండియుండవచ్చు.[25] దోషాన్ని సహించడంలో వారికున్న హేతువులేమైనా, ఆ హేతువులు యేసుకు అంగీకారమైనవి కావు. "యెజెబెలు సంగతి తేల్చుకొనడం అనేది ఈ సంఘానికి బహు ఒత్తిడిగానున్న పనియైయున్నట్టు" తుయతైరలోని క్రైస్తవులు తెలిసికోవాలని ఆయన కోరుతున్నారు.[26]

## హెచ్చరిక మరియు భయపెట్టుట (2:21-25)

### అపనమ్మకస్థులు ఎదురు చూడగలిగిందేమి

ఈ ఉత్తరంలోని తరువాత ప్రతిపాదన దాదాపు షాకులా ఉంది. ప్రభువు యిలా

అన్నారు, “మారుమనస్సు పొందుటకు నేను దానికి సమయమిచ్చితినిగాని ...” (21ఎ వ.). దేవుని దీర్ఘశాంతానికి రుజువు నీకేమైనా కావాలనుకుంటే అది యిక్కడ ఉంది. భక్తిహీనమైన ఈ స్త్రీకి మారుమనస్సు పొంది మారిన జీవిత మాదిరిలో నడచుకొనడానికి ప్రతి అవకాశాన్ని యేసు ప్రసాదించారు (2 పేతురు 3:9 చూడు). మారుమనస్సు పొందడానికి ప్రభువు జనులకు సమయమిచ్చినప్పుడు, ప్రభువు వారి పాపము విషయములో అక్కరలేనివారైయున్నట్టు, విషాదకరంగా తలంచుతారు. మారుమనస్సు పొందునట్లు యెజెబెలుకు సమయం యిచ్చినా, “అది తన జారత్వము విడిచిపెట్టి మారుమనస్సు పొందనొల్లదు” (21బి వ.). “మారుమనస్సు పొంద అది నిరాకరించింది” అని RSVలో ఉంది.

దాని అతిశయాన్ని సంఘం సహించింది, కాని యేసు అలా చేయలేదు. “ఇదిగో నేను దానిని మంచము పట్టించి[27] దానితో[28] కూడ వ్యభిచరించువారు దాని క్రియల విషయమై మారుమనస్సు పొందితేనే గాని వారిని బహు శ్రమలపాలు చేతును”[29] (22 వ.). ఈ హెచ్చరికలో, యేసు మాటల ఆటను కనుపరచారు: యెజెబెలు తన వ్యభిచారపు పడక మీదికి క్రైస్తవులను ఆకర్షించింది, దానిని దాని అనుచరులను క్రీస్తు బహు శ్రమలు అనే మంచము మీద పడవేస్తారు. ఏదియెలాగున్నా, “మారుమనస్సు పొందకుంటే” అనే యోగ్యతను గమనించు. కనికరము గల ప్రభువు ఎల్లవేళల ఈ ఏర్పాటును ప్రసాదిస్తారు.

యేసు యింకా యిలా అన్నారు, “దాని పిల్లలను నిశ్చయముగా చంపెదను” (23ఎ వ.). “పిల్లలు” అంటే, యెజెబెలు యొక్క ఆత్మ సంబంధమైన పిల్లలు,[30] తన ఉపదేశాన్ని అవలంభించినవారు.[31] “దాని పిల్లలను మరణముతో చంపెదను” అని ఆది భాషలో ఉంది – హెబ్రీ అలంకార భాషకు అర్థం “నిశ్చయమైన, భయంకరమైన మరణముతో చంపెదను” అని దాని అర్థం.[32]

తన ప్రజలకు ప్రదర్శించబడిన పాఠంగా పనికి వచ్చుట – మారుమనస్సు పొందని వారిని శిక్షించడం మనకు ఒక పాఠంగా పనికి వస్తుంది: “అందువలన అంతరింద్రియములను[33] హృదయములను పరీక్షించువాడను నేనే అని సంఘములన్నియు తెలిసికొనును” (23బి వ.). గొప్ప హృదయ పరిశోధకుడుగా, ఎవరు మారుమనస్సు పొందారో, ఎవరు లేదో ఆయన ఎరుగును. అందును బట్టి, ప్రతి ఒక్కరు దేనికి పాత్రుడో దానినే పొందబోతాడు: “మరియు మీలో ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలము ఇచ్చెదను” (23సి వ.).[34]

## నమ్మకస్థులు చేయవలసిందేమి

24వ వచనం యొక్క స్వరం త్వరలోనే కఠినత్వంనుండి కనికరత్వానికి మార్చబడుతుంది.[35] మారుమనస్సు పొందనివారికి ఏమి వేచియుందో తెలిపిన పిమ్మట, వెంటనే యేసు యిలా అన్నారు,

> అయితే తుయతైరలో కడమవారైన మీతో, అనగా ఈ బోధను అంగీకరింపక సాతాను యొక్క గూఢమైన సంగతులను ఎరుగమని చెప్పుకొనువారందరితో నేను చెప్పున

దేమనగా – మీపైని మరి ఏ భారమును పెట్టను. నేను వచ్చువరకు మీకు కలిగియున్న దానిని గట్టిగా పట్టుకొనుడి (24, 25 వచనాలు).

యెజెబెలునుండియు దాని బలపరచువారినుండియు తొలిగిపోకుండుటకు కొందరిని బాధ్యులుగా యేసు ఎంచినట్టు 20వ వచనం చూపుతుంది. అయితే ఆయన తక్కినవారిని బాధ్యులుగా ఎంచనట్టు 24వ వచనం అంటుంది. మొదటి గ్రూపులో ముఖ్యులు సంఘ నాయకులు, సంఘ క్రమశిక్షణలో ఏలాటి బాధ్యత వహించనివారు. ఎఫెసు సంఘంలో చాలకాలంగా సంఘ పెద్దలున్నారు (అపో. 20:17, 28); తుయతైరలో కూడ పెద్దలుండియుండవచ్చు (అపో. 14:23). "మందను కాయవలసిన బాధ్యత" పెద్దలకుంది (అపో. 20:28ఎ). "మరియు శిష్యులను తమవెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు" పలుకువారు మీలోనుండి వస్తారు (అపో. 20:30). "కాబట్టి జాగ్రత్తగా ఉండండి" అని అతడు వారిని కోరాడు (అపో. 20:31). తుయతైరలోని నాయకులు ఎవరైయుండినా, వారు తమ బాధ్యతను నిర్వహించడంలో తప్పిపోయారు.[36]

ప్రభువు వారిని బాధ్యులుగా ఎంచని రెండవ గుంపువారు ఎవరైయుంటారు? యెజెబెలును, దాని బృందం ద్వారా కనుపరచబడిన భీతిని గుర్తించియు, వ్యక్తులుగా ఏమియు చేయనధికారంలేని నమ్మకమైన సభ్యులని నేను నమ్ముతాను. వీరికి ప్రభువు యిలా తెలిపారు: "–మీపైని మరి ఏ భారమును పెట్టను. నేను వచ్చువరకు మీకు కలిగియున్న దానిని గట్టిగా పట్టుకొనుడి" (24సి, 25 వచనాలు). "భారము" అనేది బాధ్యతను సూచిస్తుంది.[37] "ఈ సమస్యను పరిష్కరించే భారం నీ భుజస్కందాలమీద ఉంచటం లేదు; నీవు ఏమి చేయగలవో అది చేశావు. నీ కివ్వబడిన దీవెనలను గట్టిగా పట్టుకొని నమ్మకంగా ఉండుటయే నీ బాధ్యత" అని ప్రభువు చెప్పినట్టు ఈ ప్రతిపాదనలోని సందర్భం తెలుపుతుంది.

కొద్ది సంవత్సరాల క్రితం నా స్నేహితుని యొద్ద నుండి ఉత్తరం వచ్చింది అతనున్న స్థానిక సంఘంలోని ఒక సహోదరుని చూచి అతని గద్దించాలి, వీలైతే స్థానిక సంఘం నుండి దూరం కావాలి అనే అంతగా బాధపడ్డాడు. అనేక సార్లు స్థానిక సంఘ పెద్దలతో మాట్లాడాడు. దాన్ని గూర్చి వారేమి చేయలేదు. కావున నా స్నేహితుడు దాని గూర్చి ఏమి చేయాలో తెలుసుకొన యిష్టపడ్డాడు. ఆ స్థానిక సంఘాన్ని వదలి మరొక స్థానిక సంఘానికి వెళ్ళాలనుకున్నాడు. దేవుని అనుగ్రహమువలన, దానికి ముందు ఆదివారం తుయతైర సంఘమునకు రాసిన లేఖపై ప్రసంగించాను, ఆ సంగతులు ఇంకా క్రొత్తవిగానే నా మనస్సులో మిగిలి ఉన్నాయి. తమ లేఖలో స్నేహితుడు తప్పిదములో ఉన్న సహోదరునికి "తన తప్పు మార్గమును చూపి" మరణములోనుండి ఆత్మను రక్షించు కోవాలని (యాకోబు 5:20) పెద్దల దగ్గరకు మాత్రమే కాకుండ అతని దగ్గరకు వెళ్ళాడని తన ఉత్తరములో వ్రాశాడు ఈ సమస్యను పరిష్కరించడానికి పూర్ణంగా ప్రయత్నించి (యెహెజ్కేలు 3:19) తాను చేయగలిగినదంతా చేశాడని అతనికి ఉత్తరం వ్రాశాను. పెద్దలు వారి బాధ్యతలో తప్పిపోతే, వారు లెక్క చెప్పవలసినవారై ఉన్నారు, నీవు కాదు అని నేను అతనికి నొక్కి చెప్పాను (హెబ్రీ. 13:17).

తరువాత, తుయతైరలో ఉన్న "కొంత మంది విశ్వాసులకు" యేసు ఉపదేశించిన విషయమును సూచించాను, స్థానిక సంఘమును వదలిపెట్టి వెళ్ళుటకంటే,[38] "నేను

మీతో చెప్పినదేమనగా ... ఈ బోధను అంగీకరింపని ... మీ పైని మరి ఏ భారమును పెట్టను. నేను వచ్చువరకు మీకు కలిగియున్నదానిని గట్టిగా పట్టుకొనుడి" (24, 25 వచనాలు).

ప్రస్తుతం, ఇతరులు ఏమి చేయాలో దానిపట్ల నీవు "భారం" వేసికొంటున్నావు. ఆ భారం నీమీద ఉండాలని ప్రభువు కోరడం లేదు. "దాన్ని ప్రక్కకు నెట్టివేయి, నీ బాధ్యతల మీద దృష్టి నిలుపు. ఆయన వచ్చేవరకు దాన్ని గట్టిగా పట్టుకోమని" నేను నా స్నేహితునికి తెలిపాను!

## వాగ్దానం (2:26-28)

నా స్నేహితునికి నేనిచ్చిన సలహా అంత తేలికైనదేమీ కాదు. తుయతైరలోని క్రైస్తవులకు క్రీస్తు సవాలు అంత తేలికైనది కాదని నాకు తెలుసు. భక్తిహీనమైన లోకం, అపనమ్మకస్థులైన సభ్యులు, బాధ్యతా రహితులైన నాయకులచే ఆవరింపబడియుండడం నిరాశజనకంగానే ఉంటుంది. ఈ హేతువుచేత, ఆలాటి పరిస్థితిలో ఉన్నవారికి యేసు ఈ ప్రత్యేకమైన వాగ్దానం చేశారు:

> నేను నా తండ్రివలన అధికారము పొందినట్టు జయించుచు, అంతమువరకు నా క్రియలు[39] జాగ్రత్తగా చేయువానికి జనుల మీద అధికారము ఇచ్చెదను. అతడు ఇనుప దండముతో వారిని ఏలును; వారు కుమ్మరవాని పాత్రలవలె పగులగొట్ట బడుదురు; మరియు అతనికి వేకువ చుక్కను ఇచ్చెదను (26–28 వచనాలు).

యేసు మొదటివారికి అధికారాన్ని వాగ్దానం చేశారు. ఇనుప దండముతో ఏలడమనేది కీర్తన. 2నుండి వచ్చింది. క్రీస్తు అధికారాన్ని గూర్చి మాట్లాడే మెస్సీయ ప్రవచనమది.[40] తన క్రియలను జరిగించువారికి (తనకు విధేయులైనవారికి) తన ఏలుబడిని దుష్టత్వం మీద తన విజయాన్ని ఆయన వాటాగా అనుగ్రహిస్తారు. గుర్తింపులేని ఆ పట్టణంలో తెలియబడనిదిగా ఉన్న ఆ సంఘానికి అది కనుచూపును చెదరగొట్టేలా మెరిసే దృశ్యమై యుంది.

తరువాత నిరీక్షణను ఆయన చూపారు. "ఉదయ నక్షత్రము" ప్రకాశమానమైన "నక్షత్రం"[41] సూర్యోదయానికి ముందు దిక్చక్రమందు అది కన్పిస్తుంది. ప్రకటన చివరి అధ్యాయంలో తాను "ప్రకాశమానమైన వేకువ చుక్కయునై" ఉన్నట్టు యేసు తన్ను తాను సూచించుకున్నారు (22:16). నమ్మకస్థులతో తన సంబంధాన్ని గూర్చి ఆయన మాట్లాడుతూ ఉండవచ్చు. ఏదో యొకదాని కొరకు ఎదురు చూచేలా తుయతైరలోని క్రైస్తవులకు యేసు నిరీక్షణ పుట్టిస్తున్నారు. ఉదయ నక్షత్రము ఒక నూతన దినాన్ని తెచ్చేదిగా ఎలా ఉంటుందో, అలా నిరీక్షణ లేని చీకటి రాత్రి త్వరలో గతించిపోయి, వారి జీవిత దిక్చక్రం నిరీక్షణయను నూతన దినంచేత నింపబడుతుంది.

## హెచ్చరిక (2:29)

మరల ఈ హెచ్చరికను యేసు చేర్చారు: "సంఘములతో **ఆత్మ** చెప్పుచున్న మాట

చెవి గలవాడు వినును గాక" (29 వ.). దీన్ని గమనించు, తొలిసారిగా ఈ హెచ్చరిక ఉత్తరం యొక్క ముగింపులో వచ్చింది. మిగిలిన ఉత్తరాలకు యిది మాదిరియై ఉంటుంది.

## ముగింపు

ఈ ప్రాచీన ఉత్తరంలోని అనేక సత్యాలు "శతాబ్దాల గుండా వర్తింపుకు ఆసక్తిగల మన చేతులలోనికి వస్తున్నాయి."[42] వాటిలో నాల్గింటిమీద మన దృష్టి నిలుపుదాం.

(1) *మనకు లోకంతో యింకను సంఘర్షణ ఉంటుంది; మనం రాజీ పడలేం.* సంఘం యొక్క ప్రతి నూతన తరము క్రైస్తవులు తుయతైర సంఘం ఎదుర్కొన్న సవాలులను ఎదుర్కోవలసి వస్తుంది: "లోకంలో" ఉండాలంటే (యోహాను 17:11), "లోక సంబంధులం" కాకుండా ఉండాలంటే (యోహాను 17:16).

(2) *దోషాన్ని ఆకర్షణీయంగా చేయ పలుకుబడి గల జనులు యింకా మనకు ఉంటారు; మనం తప్పు త్రోవకు తొలిగిపోకూడదు.* యెజెబెలు పిల్లలు నేడును సజీవంగాను మేలుగాను ఉన్నారు. "ఆకర్షణీయమైన, మనోహరమైన టాలెంట్ గల జనులు నైతికంగా కాని, బుద్ధి సూక్ష్మతలో కాని, లోపరచలేనివారు కానవసరం లేదు" అని గుర్తుంచుకో.[43] అందరు తేటైన వాక్యోపదేశంచేత పరీక్షింపబడవలసిందే (1 యోహాను 4:1).

(3) *మన సవాల్లను ఎదుర్కొనడానికి ప్రభువు సహాయం మనకు యింకను ఉంది; మనం నిరాశపడకూడదు.* ఏడు ఉత్తరాలలో ఉన్న ప్రతి వాగ్దానం "జయించినవారికి" యివ్వబడిందే. ఈ ఉత్తరంలో, ప్రభువు వివరణతో కూడిన పదాలను యిలా ఉపయోగించారు: "జయించుచు, అంతమువరకు నా క్రియలు జాగ్రత్తగా చేయువానికి" (26బి వ.). నీవు "జయించువాడవు" కాగోరితే, నీ జీవితాన్ని స్వాధీనం చేసి, పర్యవసానమేమైయున్నప్పటికిని, ఆయన చిత్తాన్ని జరిగించడానికి తీర్మానం కలిగియుండాలి.[44] నీవు ఆయనకు స్వాధీనమైతే, జీవితంలో ఏ సమస్యనైనా జయించడానికి యేసు సహాయపడతారు.

(4) *నీవు యింకను తప్పైయుండవచ్చు; మనం మొండిగా ఉండకూడదు.* లోకంతో రాజీపడే అలవాట్లలో గాని, ఉపదేశంలో గాని, దోషివైయున్నావా? మారుమనస్సు పొందేలా నిన్ను ప్రోత్సహించడానికి ఈ పాఠం దేవుని సంకల్పంలో భాగమైయుండవచ్చు. ఈ పాఠాన్ని నీ హృదయానికి వర్తింపజేసికో. కనికరముగల ప్రభువు నీకు విస్తరింపజేసిన ఈ అవకాశాన్ని తృణీకరించకు. నిన్ను శపించడానికి బదులు అంతములో ప్రభువు నిన్ను దీవించడానికి నేడైనా నీ జీవితాన్ని మార్చుకో!

---

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

తుయతైర సంఘంపై చేయబడిన ఎక్కువ ప్రసంగాలలో "యెజెబెలు" పేరు ఉపయోగింపబడింది. "యెజెబెలు గృహము," లేక "యెజెబెలు జంక్షన్." చివరి వాగ్దానం మీద దృష్టి నిలిపి "నక్షత్రం మీద ఆనుకొను" అని Ray Summers. క్రైస్తవుడు "తరచుగా చీకటిలో నడువవచ్చు, అనేకమైన దిగ్భ్రమలలో తిరుగవచ్చు, కాని అతన్ని నడిపించడానికి

అతనికి ఉదయ నక్షత్రముంది; [తప్పుడు నాయకత్వాన్ని] వెంబడించడానికి అతడు నిరాకరించాలి నక్షత్రం మీద ఆనుకోవాలి."[45] "శోధింపబడిన సంఘం," "రాజీపడే అపాయం" అనేవి యితర పేర్లు.

---

సూచనలు

[1]"ఆసియాలోని ఏడు సంఘాలు మరియు పత్మాసు ద్వీపము" అనే పటాన్ని చూడు. [2]Quoted in Robert H. Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 101. [3]అక్‌హిసార్ అనే ప్రస్తుతపు గ్రామానికి మధ్య ఈ విరిగిపోయిన రాళ్లున్నాయి. [4]James M. Tolle, *The Seven Churches of Asia* (Pasadena, Tex.: Haun Publishing Co., 1968), 50. [5]కొన్ని విధానాల్లో గిల్డ్సను బలీయమైన లేబర్ యూనియన్లకు పోల్చవచ్చు. [6]Alan Johnson, "Revelation," *The Expositor's Bible Commentary,* vol. 12 (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1981), 443. [7]ఈ రెండు పాపాలు దేవునిచే ఖండించబడినవైయున్నాయి. ఈ పుస్తకంలో చూడు. [8]పాఠకులలో కొందరు క్రొత్త నిబంధన క్రైస్తవ్యానికి విరోధ మతాలు, రాజకీయ సూత్రాలుగల ప్రాంతాలలో జీవిస్తుండవచ్చు – అలాంటివారికి మా సానుభూతి, ప్రార్థనా సహాయం అందిస్తున్నాం. [9]"దేవుని కుమారుడు" అనే ప్రయోగం ప్రకటనలో ఈ ఒక్కసారి ఉపయోగింపబడింది. [10]KJVలో "charity" అని ఉంది, కాని ఆది భాషలో *agape* అని ఉంది – ఇది "ప్రేమకు" క్రొత్త నిబంధన యొక్క ప్రత్యేక పదం.

[11] KJVలో "patience" అని ఉంది. అంటే సాధారణంగా దీని అర్థం "patient endurance" అని (ఓపికతో సహించుట). [12]రిపోర్టు పంపిన స్థానిక సంఘ సభ్యులు తాము ఎరిగిన ప్రతి వ్యక్తికి ఉపదేశించి యుండవచ్చు – ఫలితం లేకపోవచ్చు. అయితే యెషయా 55:11, రోమా 10:17 వెలుగులో అది జరిగియుండక పోవచ్చు. [13]Tolle, 51. [14]KJVలో "sufferest" అని ఉంది. "suffer" అనే పదానికి "allow" అనే అర్థముంది. ప్రవక్త్రి అనబడేదాని సంగతి తేల్చుకునేదానికి బదులు దాని దుర్బోధను కొందరు జరుగనిస్తున్నారు. [15]చేయబడుతున్న తప్పు బోధకు "యెజెబెలు" అనే పేరు కేవలం సింబల్‌గా ఉందని కొందరు తలంచారు. అది నిజమైయుంటే, పెర్గములో ఉపయోగించిన ప్రయోగం లాంటిది యేసు యిక్కడ ఉపయోగించేవారే: "యెజెబెలు బోధనను సరించువారు మీలో కొందరున్నారు" (2:14 చూడు). [16]యెజెబెలు కథ 1, 2 రాజులు గ్రంథాల్లో కన్పిస్తుంది. ప్రత్యేకించి 1 రాజులు 16; 18; 19; 21; 2 రాజులు 9. [17]బయలుకు స్త్రీ కౌంటర్ పార్ట్ అషేరా. [18]ఈ అద్భుత వరములు తాత్కాలికమైనవి. క్రొత్త నిబంధన రచన పూర్తి చేయబడడంతో అంతరించాయి. [19]మొదటి శతాబ్దంలో స్త్రీ సువార్తికులున్నారని "యెజెబెలును" ఉదాహరణగా మతశాఖల స్కూలులో ప్రొఫెసర్ అన్నాడట. యెజెబెలు బహిరంగంగా బోధించినట్టు గాని, ప్రభువుచే అది అంగీకరింపబడినట్టు గాని లేనే లేదు! [20]జ్ఞానతత్త్వవాదముపై ఉన్న వివరాలకు "గుండె జబ్బుతోనున్న సంఘం" పాఠం చూడు.

[21]లోకంలోని దుష్టత్వానికి వెనుక సాతాను ఉన్నట్టు ఏడు ఉత్తరాల్లో నొక్కి చెప్పబడియుంది. "సాతాను సమాజమందిరము" (2:9; 3:9), "సాతాను సింహాసనము" (2:13), "సాతాను కాపురమున్న స్థలము" (2:13). "సాతాను గూఢమైన సంగతులు." [22]"జారత్వము జరిగించునట్లును" అని గ్రీకులో ఉంది. [23]"దూత" (వర్తమానికుడు) 18వ వచనంలో సంఘ నాయకులు అనే ఊహతో చెప్పబడింది. మీ స్త్రీ/భార్య అనేది సంఘ నాయకుని భార్యను సూచిస్తుంది. [24]శ్రేష్ఠమైన చేతి ప్రతుల్లో ఈ రీడింగ్ లేదు. [25]Tolle, 52. [26]Rubel Shelly, *The Lamb and His Enemies: Understanding the Book of Revelation* (Nashville: 20th Century Christian Foundation, 1983), 38. [27]NASBలో "sickness" అనే మాట ఇటాలిక్స్‌లో ఉంది, తర్జుమాదారులు కలిపినట్టు సూచింపబడింది. ఆది భాషలో "మంచము" (a bed) KJV చూడు; ఈ పదం బహు శ్రమలకు సమాంతరంగా ఉన్నందున, ఏదో ఒక రకమైన మంచం పట్టిన బాధ అనే అర్థం కావచ్చు. [28]20వ వచనంలో "జారత్వము అనేది లైంగిక అపవిత్రతయే." 22వ వచనాన్ని బట్టి "ఆత్మ సంబంధమైన వ్యభిచారమని" కొందరు పండితులు భావించారు. "విగ్రహ సంబంధమైన పట్టణంలో, ఆత్మ సంబంధమైన వ్యభిచారంలో, సహజంగా భౌతికమైన వ్యభిచారం ఉంటుంది." అది చేసినదానికంతటికి యేసు వారిని బాధ్యులనుగా యెంచుచున్నారు. [29]"దాని క్రియల విషయమై మారుమనస్సు పొందమన్నారు" కాని "వారి క్రియల" విషయంలో అనకపోవడం అసాధారణం. ఎందుకంటె వారు యెజెబెలుతో పాటు ఉన్నారు. [30]తనవలన మార్పు పొందినవారిని పౌలు తన పిల్లలు

అన్నాడు (ఉదాహరణకు 1 కొరింథీ. 4:14; 1 తిమోతి 1:18).

[31]"దాని పిల్లలు" (23 వ.) "దానితో వ్యభిచరించినవారు" (22 వ.). వ్యత్యాసమేదైనా ఉంటే, అది ఒక డిగ్రీ కావచ్చు. "దాని పిల్లలంటే," యెజెబెలుచేత ప్రభావితం చేయబడినవారు మాత్రమే కారు, దాని సందేశాన్ని విస్తరింపజేసినవారు కూడ. [32]మంచం పట్టించడం, శ్రమల పాలు చేయడంలో యేసు అర్థమేమో సరిగ్గా తెలియదు. ఆత్మ సంబంధమైన రోగము మరణము అనే భావం కావచ్చు. యేసు యొక్క భావమేమైయున్నా, మారుమనస్సు పొందనివారికి అది అంత సంతోషకరమైనది కాదు. [33]KJVలో "reins" అని ఉంది. reins అని తర్జుమా చేయబడిన పదం అక్షరార్థంగా "kidneys"ను సూచిస్తుంది. ప్రేమకు కేంద్రం "హృదయమని నేడు" మనం అంటాం. అయితే రక్తాన్ని పంపు చేసే గుండె నిజంగానే ప్రేమకు కేంద్రం కాదు. సంవత్సరాల క్రిందట, kidney చిత్తానికి కేంద్రమైనట్టు మనుష్యులన్నారు. [34]మత్తయి 16:27; రోమా 2:6; 2 కొరింథీ. 5:10; 11:15; ప్రకటన 20:11, 12 చూడు. [35]ముందుగా చెప్పబడినట్టు ఉత్తరాల్లో ఏడు విభాగాలున్నాయి. సమయ సమయానికి మార్పులు జరిగాయి. ఇది అలాటి మార్పు: ఆ స్థానిక సంఘంలో "నమ్మకమైన కొద్ది మందితో" మాట్లాడడానికి యేసు ఆగారు. [36]దిద్దుబాటు క్రమశిక్షణ సంఘ పెద్దలచేతనే సాధ్యమౌతుందనే భావాన్ని నేను సూచించగోరాను. రెండు పాయింట్లను నేను నొక్కి చెప్పగోరుతున్నాను, (1) స్థానిక సంఘ పెద్దలను దేవుడు అభిషేకిస్తుండగా, క్రమశిక్షణ అమలు చేయవలసి వచ్చినప్పుడు పెద్దలు ప్రారంభించవలసినవారై యున్నారు. (2) ఎవరో ఒకనినుండి సంఘం సహవాసాన్ని వెనుకకు తీసికొనడానికి పెద్దలే వెనుకాడుతున్నప్పుడు, ఆ క్రమశిక్షణను అమలు చేయడం బహు కష్టమౌతుంది. [37]"భారము" అనే మాటకు ప్రతి వ్యాఖ్యానకర్త ఎంతో కొంత వ్యత్యాసమైన ఉద్దేశాన్ని కనుపరచాడు. అది ఏదో ఒక విధంగా క్రీస్తు చిత్తాన్ని సూచిస్తుందని నమ్మకం. "భారము" రెండు లేఖనాల్లో ఉంది: మత్తయి 11:28–30 (KJV), "భారము" క్రీస్తుకు లోబడడాన్ని సూచిస్తుంది. అపొ. 15:28, 29లో బాధ్యతను మోపుటను సూచిస్తుంది. ప్రకటన 2:24లోని "భారము" – యెజెబెలు పాపమునుండి తొలిగిపోడానికి సంబంధించిందని. [38]ఒకని క్రైస్తవ సాక్ష్యము రాజీ పడినప్పుడు, కొన్నిసార్లు స్థానిక సంఘాన్ని విడువ వలసి రావచ్చు. అయితే తుయతైరలో యిట్టి పరిస్థితి ఉన్నట్టు ఏ సూచనా లేదు. [39]"దాని క్రియలు" అనే 22వ వచనంలో ఉన్నదానికిని "నా క్రియలు" అని 26వ వచనానికి మధ్య తారతమ్యముంది. తుయతైరలోని క్రైస్తవులు యెజెబెలు క్రియలను యేసు క్రియలను ఒకేసారి చేయలేరు. [40]కీర్తన అంతటి సందర్భంలో, కీర్తన. 2:9ని ఆలోచించు.

[41]రోమా 5:17 చూడు. [42]బహు సాధారణమైన "ఉదయ నక్షత్రము" వీనస్ (శుక్రుడు) అనే గ్రహం, అయితే ఎప్పుడైనా ఒకసారి (అంగారక గ్రహం) మార్స్ కూడ కావచ్చు. [43]Charles R. Swindoll, *Letters to Churches ... Then and Now* (Fullerton, Calif.: Insight for Living, 1986), 29. నా వర్తింపుల్లో రెండు Swindollవలె ఉంటారు; రెండు వ్యత్యాసంగా ఉంటాయి. [44]Ibid., 29. [45]ఈ పాఠం ప్రసంగంగా ఉపయోగించినట్టయితే, దేవునితో సరిపడాలంటే పాపి ఏమి చేయాలో, తప్పు చేస్తున్న దేవుని బిడ్డ ఏమి చేయాలో వివరించు (అపొ. 2:38; 8:22).

---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. తుయతైరాను గూర్చి క్రొత్త నిబంధనలో మరెక్కడైనా చదువుతామా?
2. ఏడు ఉత్తరాల్లో తుయతైర ఉత్తరం పెద్దదని నీవు ఎందుకు అనుకుంటావు?
3. తుయతైరాలోని (guilds) యూనియన్స్‌వలన క్రైస్తవులకు ఏలాటి సందిగ్ధం ఏర్పడిందో చర్చించు. ఆ పరిస్థితికి క్రైస్తవులు ఎలా స్పందించాలని నీకు తోచును?
4. ఈ ఉత్తరంలోని యేసు వర్ణనను చర్చించు. తుయతైర సంఘానికి అధికారం యొక్క ఈలాటి వర్ణన ఎందుకు అవసరమని నీవు తలంచుతావు?
5. ఈ స్థానిక సంఘం యొక్క సద్గుణములేవి?
6. పాత నిబంధనలో యెజెబెలును గూర్చి నీకేమి తెలుసు? ఏ విషయాల్లో తుయతైరలోని యెజెబెలు ఆమెను పోలియుంది? ఏ విషయాలలో వ్యత్యాసముంది?

7. క్రొత్త నిబంధన ఉపదేశం ప్రకారం, స్త్రీలు పెద్దలు కాలేకపోయినా, బహిరంగ కూడికల్లో నాయకులు కాకపోయినా, వారికి పలుకుబడి లేదని దాని అర్థమా? చెడుగు కొరకు యెజెబెలుకు భయంకరమైన పలుకుబడి ఉంది. మేలుకొరకు గొప్ప పలుకుబడిని వినియోగించిన కొందరు క్రైస్తవ స్త్రీలను గూర్చి తెలుపుము.
8. యెజెబెలును, దాని అనుచరులును సంఘము క్రమశిక్షణలో పెట్టలేకపోవడానికి కొన్ని కారణాలేమైయుంటాయి?
9. మారుమనస్సు పొందడానికి దేవుడు యెజెబెలుకు సమయమిచ్చిన వాస్తవాన్ని చర్చించు. దుష్టులైన ప్రజలకు దేవుడు మారుమనస్సు పొందనవకాశమిచ్చిన సందర్భాలను కొన్ని యివ్వగలవా?
10. మారుమనస్సు పొందనివారిని మంచము పట్టించి బహు శ్రమలపాలు చేతుననే యేసు యొక్క హెచ్చరికను గూర్చి నీవేమనుకుంటావ్?
11. స్థానిక సంఘమంతా ఉండవలసిన తీరులో ఉండకపోయినా, దేవునికి వ్యక్తులు నమ్మకంగా ఉండే అవకాశముందా? పెద్దలు చేసిన కొన్ని తీర్మానాలతో కేవలం ఏకీభవించక పోయినందుకు సంఘాన్ని విడిచి వెళ్లవలసిందేనా?
12. ఇప్పుడు ఏ అర్థంతో మనం క్రీస్తుతో ఏలుబడి చేస్తాం?
13. ఆకాశంలో ఉదయ నక్షత్రాన్ని నీవు ఎన్నడైనా చూచావా? ప్రకటనలో “ఉదయ నక్షత్రం” ఎవరు? ఏమైయుంది?